
# నగరం

డాక్టర్ సదానంద్ శారద

ప్చ్... పావుగంట... బస్ రాదు... మనం ఎక్కవలసిన బస్ ఎప్పుడూ లేట్! .... ఆటోలో పోరాదూ... అమ్మో!... ఆటో!... ఐదు రూపాయలు బస్ టికెట్ అయితే ఐదు పదులు ఆటో చార్జి... అదీ అసలు మీటరయితే! దొంగ మీటరయితే మరో పది, పదిహేను... మీటరు కరెక్ట్‌గా లేదు బాబూ... అని చూడు. దిగండి సార్ అని కూడా అనడు - దిగు అంటాడు.. అరగంట కాబోతున్నది. ఏదో బస్ వస్తుంది - పోతుంది. ఎక్కవలసిన బస్ మాత్రం రాదు.



ఆటో అయితే.. అదిగో మళ్లీ ఆటో... హటో... హటో...గుండెల్నించి హటో ఆటో... సెవెన్ సీటర్ ఆటో జనానికి నచ్చింది. బస్ చార్జీతో ఇంటి బండిలా జామ్మని వెళ్ళిపోవచ్చు... జనానికి నచ్చింది. పోలీసులకు నచ్చలేదు. ఆ అంతా బుకాయింపు. నచ్చకపోతే అస్సలుకే తీసేయవచ్చు కదా... ఆర్టీసికి మాత్రం మంచి జెర్క్ ఇచ్చావు బ్రదర్! సెవెన్ సీటర్ ఆటో జిందాబాద్.. ఈ రూట్లో లేదే!! జనాన్ని మాత్రం కుక్కకు బాబూ.. అరరే.. ఏవిటా తోపుడు! బస్‌స్టాప్‌లోకి తోసుకువస్తారేం.. ఇక్కడా నుంచోనివ్వరా? ఏ చేయమంటారండి.. పోలీసులు తోసేస్తున్నారు... అంతేకదా వాళ్లకు తెలిసింది... మంత్రిగారి కారు పోతున్న దండీ... చూళ్లేదూ .. చూశాను.. చూశాను.. ముందు పైలట్... వెనక ఎస్కార్ట్... ఓహ్... ఓహ్.. బతుకంటే మీదోయ్.. బజారు దుబ్బంతా మాదోయ్.. అగ్గిపెట్టె వుందా? ... ఎవరిని కాల్చేస్తావ్ బాబూ... సిగరెట్.. వొద్దు... స్మోకింగ్ ఈజ్ ఇంజూరియస్ టు హెల్త్... అగ్గిపెట్టె వుందా లేదా? .. లేదు... లేదు... అగ్గిలాంటి కోపం వుంది... ఎవరి మీద... ఏమో తెలీదు...

సార్.. ఎస్... సారూ... ఊ చెప్పు... సారూ... చెప్పవయ్యా ఏంకావాలి?.. పారడైజ్‌కు దారెటు సారూ... పారడైజ్‌కు దారా!... అవున్సారూ... తెలీదు... ఎవ్వరికీ తెలీదు.. పారడైజ్‌కు దారి తెలిస్తే ఇక్కడెందుకుంటాం!... ఏమో అంటున్నరు సారూ, సమజ్ అయిత లేదు, జర సమజ్ అయేటట్లు చెప్పుండ్రి... పారడైజ్‌కు దారి ఎవ్వరికీ తెలియదు... అర్థమయిందా?... కాలే... సమజ్ కాలే... పారడైజ్ టాకీస్ సారూ... పారడైజ్ టాకీసుకా?... అవున్నారూ... ఇంకెక్కడి పారడైజ్ టాకీసయ్యా! ... పారడైజ్ లేదు.. లిబర్టీ లేదు... కూల్చేశారు! ... గరీబోణ్ణి.. శానాదూరం నుంచి వొచ్చిన... జెర సమజ్ అయేటట్లు చెప్పుండ్రి సారూ... పారడైజ్ టాకీస్ ఇప్పుడు లేదు పెద్దయ్యా... అట్లనా.. ఆ.. గా సందులకు పోవాలె.. ఆ సందులోకి వెళ్లాలా?... అవ్.. అయితే ఇట్లా చక్కగా వెళ్ళి ఎడంవైపు రోడ్డుకి తిరుగు.. కొంచెం దూరం పోగానే ఎదురుగా ఒక సందు వస్తుంది... అదే పారడైజ్ సందు... సరే బాంచను.. నీ కడుపు సల్లంగ ఉండ... ఇట్ల సక్కగ పోయి ఎడం రోకు తిరగనా.. ఆ జాగ్రత్త... జాగ్రత్త!... అట్లనే బాంచెను...

అన్నా బాగున్నవా... ఉఁ!! బాగున్నవా అన్నా... ఎవరు బ్రదర్?... ఈ కాంక్రీట్ జంగిల్‌లో ఇంత ఆత్మీయంగా పలకరించేది ఎవరు బ్రదర్? .... నేనన్నా...గుర్తుపట్లే... యాద్గిరిని.. యా...ద్గి...రీ... నువ్వా తమ్మీ.. అవునన్నా... ఇట్లై పోయావేం తమ్మీ? బాగా సన్నబడిపోయావ్.. ఏం జేయనన్నా.. ఒకటే రంది... ఎందుకు తమ్మీ? ... గా వొరంగల్ ఆజంజాహి మిల్లు మూసేసిరా... ఆల్విన్ మూసేసిరా... ఈనకు తెల్వంది ఏమున్నదన్నా.. ఒక్కటొక్కటి మిల్లులన్నీ మూసేయబట్టిరి... గా కార్మికులంత ఏంగావాలె? ఇగ మా కంపనీ ఎప్పుడు మూస్తరోనని గుటగుటగ ఉన్నదన్నా.. గంత రంది గుండెలకూసుంటె ... తిన్నది ఒంటబట్టదా... సన్నబడమా అన్నా... నిజమే తమ్మీ... కార్మికుల బతుకులు దినదిన గండంగా మారాయి... ఎప్పుడు ఏ ఫ్యాక్టరీ మూతపడుతుందో తెలియదు.

ఆల్విన్ అవుట్... ఐడిపియల్ అవుట్... నిజాం షుగర్ ఫ్యాక్టరీ అవుట్... ఆసియాలోనే పెద్దదైన గోదావరిఖని ఎరువుల ఫ్యాక్టరీ అవుట్.. తనూ అవుటైపోయిందు కదా... ఇప్పుడేం లాభం.. జనానికి జరగకూడని నష్టం జరిగిపోయాక... అసలు ఈ ప్రైవేటీకరణ అంటే ఏమిటి?

ప్రభుత్వ ఆస్తుల్ని, సంస్థల్ని చౌకగా అమ్మేయడం... అమ్మేయడమా? ... కొనడమా?.. పాయింటే... ఒకవంక అమ్మేయడం.. మరోవంక బామ్మర్దుల పేర, భార్యల పేర, బామ్మల పేర కొనేయడం... ప్రభుత్వ ఫ్యాక్టరీలను మూసేసి ... తమ ఫ్యాక్టరీ సరుకులు అమ్మడం...

ఎటో పోతున్నావన్నా.. ఇయ్యాల అయితారం... ఆఫీస్ లేదు గదా... అవును తమ్మి దిల్‌షుక్‌నగర్ వెళ్లాలి. ఏం నగరన్నా గది... ఎప్పుడూ తికమకే నాకు. దిల్‌సుఖ్‌నగరా... దిల్‌కుష్‌నగరా... రెండూ కాదులే తమ్మీ.. నగరానికి రెండూ దూరంలే తమ్మీ... దిల్‌షుక్‌నగర్‌లో మా పెద్దమ్మను చూడాలని వెళ్తున్నా.. మొన్నటిదాకా ఊళ్లో వుండేది... ఈమధ్యనే మా పెద్దమ్మ కొడుకు... ఒక్కడే కొడుకు... గవర్నమెంట్ ఆఫీస్‌లో ఉద్యోగం పెద్దమ్మనుసిటీకి తీసుకొచ్చాడని విన్నాను.

మీ పెద్దమ్మ కొడుకు... తల్లిని యాదికి బెట్టుకున్నాడా!... సిటీకి తీసుకొచ్చుకున్నాడా... గా దయలు యింకా వున్నాయా అన్నా... గా అర్లు ఇంకా ఉన్నయా అన్నా.. అవును తమ్మీ... ఊళ్లె వున్న భూమి, ఇల్లు అమ్మేసి సిటీకి తల్లిని తీసుకొచ్చిండట మా అన్న... చూసొద్దామని వెళ్తున్నా.. ఇవ్వాళ సెలవు కదా.. అవ్... వెళ్లిరా అన్నా... గా బండిమీన గవి ఏంటియన్నా... నిగనిగ ఎట్ల మెరుస్తున్నయో చూడు.. పండ్లన్నా.. పండ్లు.. అవి నిజం పండ్లు కావు తమ్మీ... స్వర్ణాంధ్ర పండ్లు... ఆం ... అంటే ఏందన్నా... ... మనల్ని భ్రమపెట్టే పండ్లు తమ్మీ.. మట్టి పండ్లు... ఒట్టి పండ్లు... నిజం పండ్లు కావు... అట్లనా అన్నా... నేను నిజం పండ్లే అనుకున్నా.. కాదు తమ్మీ... జనాన్ని ఎంత బాగా భ్రమల్లో ముంచితే అంత పెద్ద నాయకుడు... అంత పెద్ద వ్యాపారి... ఏదో కొంతకాలం భ్రమలల్ల ముంచుతరుగాని... ఎల్లకాలం ముంచలేరు గదన్నా... జనం ఏమన్నా వెర్రోళ్లా?... కాదు తమ్మీ.. కాదని మొన్న నిరూపించారు గదా...

ఎటో పోతున్నావ్ తమ్మీ... మందుల షాపు కన్నా... మా సంటిదానికి రొండు రోజుల్నుంచి పాణంల బాగలేదు. డాక్టరు మందులు రాసిచ్చిండు... అట్లాగా... జాగ్రత్తగా మందులు వాడు తమ్మీ... అశ్రద్ధ చేయకు.. చేయనన్నా.. గా పొలగాండ్లను చూసుకొనే బతుకుతానం గదన్నా... గావాళ్లే మన కండ్లళ్ల ఎలుగులు కదాన్నా... బాగా చెప్పావ్.. తమ్మీ.. డబ్బుకు పేదోళ్లమైనా... ప్రేమకు పేదోళ్లం కావద్దు తమ్మీ... గదీ మాట.. మరి నే వెళ్తానన్నా.. దయుంచు.. మంచిది తమ్మీ.. వెళ్లిరా.. అందరినీ అడిగినట్లు చెప్పు... చెప్తానన్నా...

ప్చ్! ... ఇంకా బస్ రాలేదు... ఇంకా మోక్షం రాలేదు... ఇంకా స్వాతంత్ర్యం ..... వచ్చింది ... వచ్చింది... ఆ వచ్చేది ఎవరు? ... నారాయణే కదూ... అవును నారాయణే!.. నారాయణ నువ్వు కూడా ఇట్లా అయిపోయావేం!. నారాయణా నువ్వు

## స్క్రిప్ట్ నచ్చాలి

'ప్యార్ కా సూపర్ హిట్ ఫార్ములా' సినిమాలో నటించిన మీరా వాసుదేవన్‌కి బాలీవుడ్‌లో నిలదొక్కుకునే ఫార్ములా మాత్రం తెలిసిరాలేదు. ఫెయిర్ అండ్ లవ్‌లీలో మోడల్‌గా నటించి అందరినీ ఆకట్టుకున్న మీరాకి అవకాశాలు మాత్రం రాలేదు. మొదటి సినిమా తరువాత ఎనిమిది నెలలు ఖాళీగా వుంది. మన తెలుగులో కూడా గోల్‌మాల్ అనే సినిమాలో నటించింది కాని ఎవరికీ గుర్తులేదు. ఆ సినిమా హీరో చక్రవర్తినే జనం మరిచిపోయారు. ఇక మీరా ఎవరికి గుర్తుంటుంది. 'నాకు అవకాశాలు రాక కాదు. చాలా వచ్చాయి. కాని స్క్రిప్ట్ నచ్చలేదు' అంటోంది మీరా.





## మోడల్ పిల్ల సోనాలిక

సోనాలిక సహాయ్ కొత్తగా మోడలింగ్‌లోకి వచ్చి సూపర్ ఫిగరై కూర్చుంది. పలు ఇంగ్లీష్ పత్రికలకు ముఖచిత్రమైన సోనాలిక మనసులో ఏదీ దాచుకోదు. హాలీవుడ్ నటుడు బ్రాడ్‌ఫిట్‌తో పడగ్గది సౌఖ్యమనుభవించాలని తన కోరికంటూ స్టేట్‌మెంట్ ఇచ్చేసరికి పత్రికలు దాన్ని చిలవలు పలవలు చేసి రోజుల తరబడి వార్తల్ని వండాయి. అమ్మాయి బావుంది కదాని కుర్రాళ్లు వెంటపడితే పప్పులుడకవు. వాళ్ల నాన్న మిలట్రీ ఆఫీసర్. గుండెట్టి కాల్చేస్తాడు.

కూడా ఇట్లాగే అయిపోతావా!! ... వయసుకు ముందే తల వెంట్రుకలు తెల్లబడి.. నడుం వంగి... చేసేది ఏం ఉద్యోగం? ఎయిడెడ్ స్కూల్లో టీచర్... నడుం వంగదూ మరి!.. మూడు నెల్లకు.. నాలుగు నెల్లకోసారి జీతాలు... వాళ్ళెట్లా బతకాలి? నెలనెలా జీతం అందితేనే సరిపోని బతుకులు... ఇక మూడు నెల్లకు.. నాలుగు నెల్లకు జీతాలతో టీచర్లు ఎట్లా బతుకుతారు? .. పిల్లలకు పాఠాలు ఎట్లా చెబుతారు?... తీర్చిదిద్దే చేతుల్ని బలహీనం చేస్తే దేశం ఎట్లా బాగుపడుతుంది? ... దేశం బాగుపడటం ఎవరిక్కావాలి చెప్పు?... మనమంతా దేశాన్ని మరచిపోయి ఎన్నాళ్లైంది!...

ఫండ్స్ లేవు. ఉంటె జీతాలు సరిగా ఇవ్వరా? ఓహో ఫండ్స్ ఎందుకు లేవు బాబూ?... ఎన్నింటికో ఫండ్స్ వచ్చి టీచర్ల జీతాలకే రావా?... ఖజానా ఖాళీ.. ఎవరు మటుకు ఏం చేస్తారు! అట్లాగా... ఖజానా ఖాళీనా... ఖాళీ ఖాళీ ... తాగండి తాగండి అంటే జనం తాగుతున్నారా.. అయినా ఖజానా ఖాళీ!... విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారా... అయినా ఖజానా ఖాళీ.. పబ్లిక్ కంపెనీలు, కార్ఖానాలు అమ్మారా.. అయినా ఖజానా ఖాళీ... ప్రపంచ బ్యాంక్ రుణాల మీద రుణాలు ఇస్తున్నదా... అయినా ఖజానా ఖాళీ.. రెండు రూపాయలకు కిలో బియ్యం రద్దు.. సబ్సిడీలు రద్దు.. అయినా ఖజానా ఖాళీ.. అసలీ ఖజానా అడుగున ఏముంది బ్రదర్?.. సొరంగం!...

కోఠీ.. కోఠీ... షేరింగ్ ఆటోనా... అవున్సార్... అయితే ద.. కోఠీలో బస్ దొరుకుతుంది.. పద పద... అంచెల బతుకు.. పద పద.. అట్లా మజ్లీలు చేసుకుంటూ.. పద పద... పదవయ్యా బాబూ...

* * *

హమ్మయ్య! .. ఎట్లాగో చేరుకున్నా... ఈ వీధిలోనే కదూ.. మా కజిన్ బ్రదర్ వుండేది... వీధి చాలా మారిపోయింది... బంగళాలు పెరిగాయి... చెత్తాచెదారం పెరిగింది... వేగం పెరిగింది... జెర సైడ్ ప్లీజ్.. సైడ్‌కే ఉన్నానయ్యా బాబూ.. ఇంకెంత సైడైపోనూ?...

అదిగో అ ఇల్లు... గేటు మూసి వుంది... తెరిచి వెళ్ళొచ్చును.. కుక్క ఉన్నది జాగ్రత్త అనే బోర్డు ఉందా? .. లేదు... ఇదివరక్కూడా లేనట్టు గుర్తు. అయితే గుండె మీది నుంచి చేయి తీసేయ్... తీశాను.. తీశావా... ఉఁ ... అడుగు ముందుకు వేయి... వేస్తాను.. మా పెద్దమ్మను చూడాలి... ఎట్లా ఉందో!... కొడుకు సిటీకి తీసుకొచ్చాడు... బాగానే వుంటుంది... అక్కడ ఇల్లు, పొలం అమ్మేశాడట... ఎందుకు మరి! .. తల్లి తన దగ్గరే ఉంది కదా... కొడుకును ... కోడలిని .. మనవరాలిని, మనవడిని కళ్ళనిండా చూసుకుంటుంది.. మా పెద్దమ్మ అదృష్టవంతురాలు... పెద్దమ్మా నువ్వింకేం రంది పడకు.. కళ్లముందు నీ కొడుకు ఉంటాడు కదా... నీకింకేం కావాలి? .. ఏమీ వద్దు బిడ్డా.. కళ్లల్లో ఆ నీళ్లెందుకు.. మనసు నిండినా వస్తాయి.. మండినా వస్తాయి... నీ కష్టాలు బాసినయి.. మంచిగుండు పెద్దమ్మా.. ఉంట బిడ్డా...

ఎంతసేపు నిల్చుంటావ్ .. గేటు తెరువు.. కిర్.. తెరిచాను.. లోపలికి అడుగు..

ఎవరు?...

పనిమనిషి ఉన్నట్టు గుర్తు.. అడుగుతున్నది.

నేను.. నేను అంటె ఆమెకెట్లా తెలుసు?.. ప్రక్కగది శుభ్రం చేస్తూ.. ముందుగదిలోకి వచ్చింది. అదే మా అన్న డ్రాయింగ్ రూం. ఆ ప్రక్కగదిని ప్రత్యేకంగా మా పెద్దమ్మకు కేటాయించారేమో..

ఇంకో అడుగు..

ఎవరు మీరు?...

నేను... నేను.. మా పెద్దమ్మను చూడటానికి వచ్చాను. అన్నయ్య ఉన్నారా?

సారా! ... లేరు.. బయటికి వెళ్ళారు. వదినె.. పిల్లలు...

వాళ్లు కూడా బయటికి వెళ్లారు.

అయితే మా పెద్దమ్మ ఒక్కతే ఉందా ఇంట్లో?...

మీ పెద్దమ్మ ఎవరు?...

అదేనయ్యా.. మీ సార్‌గారి తల్లి... నాకు పెద్దమ్మ అవుతుంది. ఆ ప్రక్కగదిలో ఉందా?.. ఆ గదిని ప్రత్యేకంగా మా పెద్దమ్మకు ఏర్పాటు చేశారా?...

ఉహుఁ.. ఆ గదిలో కంప్యూటరున్నది.

మరి మా పెద్దమ్మ ఎక్కడున్నది?.. లోపల గదిలో వున్నదా?... కొంచెం పిలుస్తావా?..

మీ పెద్దమ్మ ఇక్కడ లేదు.

మొన్ననే మా అన్న ఊరినుంచి తీసుకొచ్చారు గదా..!

తీసుకొచ్చారు – కాని ఇక్కడ లేదు.

ఎక్కడుంది మరి?... కొడుకులు, బిడ్డలు ఇంకెవరూ లేరే!!

ఆమెను ఓల్డేజ్ హోమ్‌లో .. ముసలివాళ్ళు నుంచే ఆశ్రమంలో చేర్చారు సార్..

!!!!!

అయ్యో!... అలాగా.. తల్లిని ముసలివాళ్లుండే ఆశ్రమంలో చేర్పించాడా మా అన్న?...

ఉఁ...

అన్నన్నా!... ఎంత పని చేసినవన్నా.. ముసల్దాన్ని నమ్మించి ... ఆస్తులమ్మి.. ఎంతపని చేసినవన్నా... నగరం తెలివి ముందు.. పల్లెలు... మా పెద్దమ్మలు!!